బస్టాప్.

ఆమె విసుగ్గా బస్ కోసం చూస్తోంది. అసహనంగా వేతివాచీ వంక మరోమారు చూసుకుంది. ఏడుగంటలయింది. చీకటిపడి చాలాసేపయింది. ఆమె అన్ ఈజీగా కదిలింది.

ఆమె వంకే చూస్తున్నాడు భాస్కర్.

బస్టాప్‌కి ఎదురుగా ఉన్న నాలుగంతస్తుల బిల్డింగ్ అది. ఆ బిల్డింగ్ థర్డ్‌ఫ్లోర్‌లోని తన గదిలో రివాల్వింగ్ ఛైర్‌లో కూర్చుని విండోలో నుండి ఆమెనే గమనిస్తున్నాడు భాస్కర్.

చాలా అందంగా ఉందామె. అతి తక్కువ అలంకరణతో అద్భుతంగా కనిపిస్తోంది. మిడిల్ క్లాస్ అమ్మాయి. అటువంటి వాళ్లంటే అతడికి చాలా ఇష్టం... కాదు... కోరిక!

ఆఫీస్ అవర్స్ అయిపోయాక విండో నుండి ఆ బస్టాప్ వంక చూడడం అతడి దినచర్యలో ఒక భాగం. ఆ తర్వాత కంటికి నచ్చిన అమ్మాయి కోసం ప్రయత్నించటం అతడి హాబీ.

అంత పెద్ద హోదాగల యువకుడు తనతో ఎందుకు మాట్లాడుతున్నాడో అర్థంకాక కాబోలు. ఆమె ప్రశ్నార్థకంగా అతడి వంక చూసింది.

"చాలా సేపటి నుండి నేను మిమ్మల్ని గమనిస్తున్నాను. మీరెక్కడికో అర్జంటుగా వెళ్లాల్సినట్టుంది. మీరెక్కవలసిన బస్సు ఎప్పటికి వస్తుందో... మీకు అభ్యంతరం లేకపోతే నేను మిమ్మల్ని దిగవలసినచోట డ్రాప్ చేస్తాను.

ఆమె బెరుకు కొద్దిగా తగ్గింది. అయినా బిడియం పోలేదు. "వద్దులెండి" మొహమాటంగా అందామె.

"అవసరం అందరికీ వస్తుంది. బిడియపడకుండా నన్ను మీ స్నేహితుడిలా భావించుకుని రండి..." అతని మాటల్లో ఆదరణ!

తను చాలా అర్జంట్‌గా వెళ్లాలి... ఈ అవకాశం తప్పిపోతే... అమ్మో— ఆమె ముఖంలో కంగారు కనిపించిందీసారి. మౌనంగా నడిచి అతడి కారెక్కింది.

# సాని-సంసారి

ఈ రోజు ఓ మధ్యతరగతి అమ్మాయి తనకంట పడింది. ఇలాంటి అమ్మాయిలు అంత త్వరగా లైన్‌లో పడరు. పడితేమాత్రం వారితో పొందు చాలా అద్భుతంగా ఉంటుంది. వద్దంటూనే ఆహ్వానిస్తారు. అలాంటి సుఖం కోసం ఎంత కాలాన్నయినా, ఎంత డబ్బయినా వెచ్చించవచ్చు. ఎంత రిస్క్ అయిన తీసుకోవచ్చు.

ఆఫీస్ లాక్ చేసి హుషారుగా ఈలవేసుకుంటూ లిఫ్ట్‌వైపు నడిచాడు— పార్కింగ్‌లోని కారు తీసుకుని బస్టాప్‌వైపు పోనిచ్చాడు.

తన ముందు ఆగిన కారు చూసి ఉలిక్కిపడిందామె. తన ప్రక్కన ఎవరూ లేకపోవటం చూసి భయపడింది.

ఆమె కళ్లల్లోని బెదురుచూసి నవ్వుకున్నాడు భాస్కర్. కారు దిగి ఆమె వంక నడిచాడు. ఆమెను చేరి చెప్పాడు.

"నా పేరు భాస్కర్... ఎదురుగా కనిపించే ఆ బిల్డింగ్‌లోనే నా ఆఫీస్. సుస్మిత కాస్మొటిక్స్‌కి మేనేజింగ్ డైరెక్టర్‌గా చేస్తున్నాను."

భాస్కర్ గర్వంగా నవ్వుకున్నాడు. ఆమెను కారెక్కించగలిగాడూ అంటే సగం విజయం సాధించినట్టే—

కారు ముందుకు దూకించాడు.

"మీ పేరేమిటి?"

"పార్వతి"

"ఎక్కడికెళ్లాలి?"


"సరూర్‌నగర్"

"మీ ఇల్లు సరూర్‌నగర్‌లోనా?"

"కాదండీ— అక్కడ నా ఫ్రెండుంది. వాళ్లింటికి" పార్వతి గొంతు సన్నగా వణికింది. లోపలి నుండి సన్నగా ఏడుపు కూడా రాసాగింది.

"ఈ వేళప్పుడు ఫ్రెండింటికా?" ఆశ్చర్యంగా ప్రశ్నించాడతడు.

పార్వతి చప్పున ఏడవసాగింది. "మా అమ్మకు ఆరోగ్యం సరిలేదండీ... హాస్పటల్‌లో చేర్చాం —డాక్టర్స్ మందులకీ, ఎక్స్‌రేలకి, ఫీజులకి వెయ్యి రూపాయలు కావాలన్నారు. నా దగ్గర నాలుగు రూపాయలు మించిలేవు. అందుకే సరూర్‌నగర్



కోలపల్లి ఈశ్వర్రావు

లోని నా ఫ్రెండ్ ప్రియంవద ఇంటికి అప్పు అడిగేందుకు వెళ్తున్నాను..." వెక్కుతూ చెప్పింది.

"ఊరుకోండి–" ఆమెను సముదాయిస్తున్నట్లుగా భుజంమీద చెయ్యివేసి రాపాడించాడు. ఆ స్పర్శాసుఖానికే అతడికి అపరిమితానందం కలిగింది. అంతేకాదు అతడు మనసులో అనుకున్నాడు.

"ఆపదలో వున్న అమ్మాయి దొరికింది. వీరి అవసరానికి ఉపయోగపడితే కోరింది పొందేందుకు మార్గం సులభం అవుతుంది."

కారు మెల్లిగా సరూర్ నగర్ వైపు వెళుతుంది.




"ఆ ప్రియంవద ఎవరో డబ్బులేదని చెపితే బాగుండు, ఆ వెయ్యిరూపాయలు తనే ఇచ్చి, కావలసింది దోచుకోవచ్చు. ఇలాంటివారికి తల్లి, తండ్రి, భర్త అనే సెంటిమెంట్స్ ఎక్కువ.

కారు సరూర్ నగర్ చేరింది. ఓ ఇంటిముందు ఆపించింది పార్వతి. కారు దిగి ఆ ఇంటివంక చూసి బిత్తరపోయింది. ఆ ఇంటికి లాక్ వేయబడి ఉంది.

అతడు కారులో నుండే ఆమె పరిస్థితి చూసి ఆనందపడ్డాడు.

"నాకు అనుకూలంగానే జరిగింది!"

పార్వతి కారులో కూర్చుని తల పట్టుకుంది. ఏడుపుని అతి ప్రయత్నం మీద అణచుకుంటున్నట్లు డొక్కలు ఎగురుతున్నాయ్ —

"ప్రియంవద ఏదో ఊరు వెళ్లినట్లుంది— ఈ రాత్రికి రాదేమో, ఇప్పుడు నా పరిస్థితి ఏమిటి..." మనసులో అనుకుంటున్నట్లు పైనే అంది.

భాస్కర్ చప్పున అన్నాడు.

"మీరు బాధపడకండి... ఆ డబ్బు నేనిస్తాను..."

ఆమె అదిరిపడింది— "మీ... మీరా"

## ఈ వారం శృంగారకథ

"అవును నేనే..." కారు కదిలించాడు మెల్లిగా!

"వద్దండీ..." కంగారుగా అంది పార్వతి.

"తీసుకోకపోతే నీ తల్లి మందులులేక హాస్పటల్ లో......"

పార్వతికి తన తల్లి మరణ దృశ్యం కళ్లముందు కదలాడింది. విగురుటాకులాంటి శరీరం మెల్లగా వణికింది.

"నా గెస్ట్ హౌస్ లో క్యాష్ ఉంది. రండి — స్తాను..."

"పార్వతి మాట్లాడలేదు. కారు జూబ్లీహిల్స్ వైపు మళ్లింది.

రెండు నిముషాల తర్వాత కారు పచ్చని చెట్ల మధ్య దాక్కున్నట్లున్న చిన్న గెస్ట్ హౌస్ ముందు ఆగింది.

ఆమె బిత్తరచూపులు చూస్తూ అతడి వెనుకే గెస్ట్ హౌస్ లోనికి వెళ్లింది— "ఇల్లు బాగుంది" అని అనుకోకుండా వుండలేకపోయింది.

"కూర్చోండి" సోఫా చూపిస్తూ చెప్పాడతడు.

"నేను... నేను త్వరగా వెళ్లాలండీ..."

"వస్తున్నాను..." అతడు బెడ్‌రూంలోనికి వెళ్లాడు. అరనిముషం తర్వాత అక్కడి నుండి వినిపించింది..." ఇలా రండి..."

ఆమె వెళ్లాలా వద్దా అని కొద్దిక్షణాలు తటపటాయించి, ఇక తప్పదన్నట్లుగా ఆ రూమ్‌వైపు అడుగులేసింది.. రూమ్‌లో అడుగుపెట్టింది— గదినిండా చిందరవందరగా పడివున్న సెక్స్ పుస్తకాలు— గోడలకు తగిలించి ఉన్న పూర్తి నగ్న చిత్రాలు.

ఆమెకు భయం వేసింది. భీతహరిణేక్షిణిలా అతడివంక చూసింది. అతడు నవ్వుతున్నాడు— అతడి చేతిలో డబ్బు.

"ఇదిగో పార్వతీ! నువ్వు కోరిన వెయ్యిరూపాయలు" అతడు ముందు కదిలి ఆమె దగ్గరగా వచ్చాడు. ఆమె చేతిలో డబ్బు ఉంచాడు.

పార్వతి ఆ డబ్బు అందుకుంది— "చాలా థ్యాంక్సండీ... నేనెవర్నో తెలియకుండానే అప్పు ఇచ్చారు— మీ ఋణం ఎలా తీర్చుకోను?" కృతజ్ఞతగా అతడి వంక చూస్తూ పలికిందామె.

"ఇది అప్పుకాదు— కేవలం సహాయం— పోతే నువ్వు అన్నావు చూడూ— నా ఋణం ఎలా తీర్చుకోవాలని? ఆ ఋణం తీర్చుకునే మార్గం ఒకటుంది..." అదోలా నవ్వాడు భాస్కర్.

"ఏమిటది?" పార్వతి తనకళ్లను అమాయకంగా తిప్పింది.

భాస్కర్ ఆమె దగ్గరగా వచ్చాడు. ఆమె భుజం మీద చెయ్యివేశాడు. మరో చెయ్యి నడుము చుట్టూ పోనిచ్చాడు. ఆమె పెదాల మీదకు ఆత్రంగా వంగాడు.

"మీరు... మీరు..." ఆమె నోటివెంట మాటరాలేదు.

భయంతో వణకసాగింది.

"ప్లీజ్ ఒక్కసారి... ఈ ఒక్కసారే— ఆ తర్వాత నువ్వా డబ్బు తీసుకెళ్లిపోవచ్చు. నీ తల్లి ప్రాణాలు రక్షించుకోవచ్చు. ఇంత సహాయపడే నా కోరిక తీర్చవూ..."

"వద్దండీ... నన్ను పాడుచేయకండి..." ఆమె అతడిని తోసేయాలని చూసింది. కానీ, ఆమె పెనుగులాడే కొద్దీ అతడి పట్టు మరింత బిగుసు కోసాగింది. అతడి చేతులు పార్వతి శరీరం మీద ఎక్కడెక్కడో తడమసాగాయ్ — భాస్కర్ పిచ్చి పట్టినట్లుగా గొణుగుతున్నాడు.

పార్వతి కాసేపు ప్రతిఘటించింది. ఆ తర్వాత తన తల్లి గుర్తుకొచ్చిందో, పెనుగులాడీ, ప్రయోజనం లేదనుకుందో— నిస్సహాయంగా అతనికి లొంగిపోయింది.



## పాపం రవీనా టాండన్

ఇటీవల అజయ్ దేవగన్ శిల్పాశిరోద్కర్, నగ్మాల వెంట పడుతున్నాడని వార్తలు వస్తున్నాయి. సిమ్లాలో జరుగుతున్న షూటింగ్‌లో అజయ్ ఇదే పనిమీద ఉన్నాడట.

పాపం! అజయ్ దేవగన్ వెంట పడిన రవీనా టాండన్ పరిస్థితి ఘోరంగా తయారయింది.

మరి అజయ్ దేవగన్‌ని వదిలేసి తన మాజీ ప్రియుడు సంజయ్‌కపూర్ దగ్గరికి వెళుతుందో లేక మరో క్రొత్త ప్రేమికుడ్ని వెతుక్కుంటుందో చూడాలి.

భాస్కర్ కోరిక తీరింది. అలసటగా ప్రక్కకు ఒరిగాడు. పార్వతి మెల్లగా తేరుకుంది. మోకాళ్ల మీద తలపెట్టుకుని ఏడవసాగింది. వెక్కి వెక్కి ఏడవసాగింది.

భాస్కర్‌కి ఆమెను చూస్తే జాలివేసింది— "పాపం ఈమె అవసరాన్ని నా పశువాంఛకోసం ఉపయోగించుకున్నానే..." అని నిర్మలంగా బాధపడ్డాడు. లేచి, బీరువాలో నుండి మరో వెయ్యిరూపాయలు తెచ్చి, ఆమె ప్రక్కగా పెట్టాడు.

"పార్వతీ! ఏదో ఆవేశపడ్డాను. జరిగిందేదో జరిగిపోయింది. ఆ రెండువేలుతో నీ తల్లికి వైద్యం చేయించు. రా... నిన్ను కారులో హాస్పిటల్ ముందు దిగబెడతాను......"

ఆమె తలెత్తింది— అతడివంక నిప్పులు కురిసే కళ్లతో చూసింది. వెంటనే లాగి అతడి చెంపమీద కొట్టింది.

భాస్కర్ చెంప ఛెళ్లుమంది— కానీ అతడికి కోపం రాలేదు. ఆవేశంలో ఉన్నా ఆడపిల్ల అలా చేయడం సహజమేననుకున్నాడు.

విసురుగా పార్వతి బయటకు పరుగెత్తింది.

భాస్కర్ క్రింద ఉన్న రెండువేలరూపాయలూ తీసుకుని తనూ పరుగెట్టి, బలవంతంగా పార్వతిచేతిలో కుక్కాడు.

వీధి మలుపువరకూ పరుగెత్తిన పార్వతి ఆగి, వెనక్కి తిరిగిచూసి, భాస్కర్ రావటం లేదని నిర్ధారించుకుని— అదోలా నవ్వుకుని తాపీగా అడుగులు వేయసాగింది.

"పాపం అమాయకుడు" మనసులో అనుకుందామె.

భాస్కర్ ఆమె కొట్టిన చెంపదెబ్బ నుండి తేరుకున్నాక— "ఈ పిచ్చిపిల్ల ఈ షాక్ భరించలేక ఏదయినా అఘాయిత్యం గానీ చేసుకుంటుందేమో..." అని భయపడ్డాడు.

కారు తీసుకుని ఆమెను వెతుక్కుంటూ బయలుదేరాడు— ప్రతిరోడ్డూ వెతికాడు—

ఆమె మాత్రం కనిపించలేదు.

★ ★ ★

"ఏవిటే ఈ రోజు చాలా హుషారుగా ఉన్నావ్?" మంచం మీద కూర్చుని బీరు సేవిస్తున్న పార్వతిని అడిగింది లలిత.

"ఈ రోజు రెండువేలు సంపాదించాను— అదీ నా సంతోషానికి కారణం."

"రెండువేలా— ఎలా?"

"అదో గమ్మత్తు..."

"కొంపదీసి ఏ విటుడి జేబునో కొట్టేశావా ఏవిటి?"

"ఛఛా— దొంగతనం మా ఇంటావంటా లేదే లలితా..."

"మరి ఒక్కరాత్రిలోనే రెండువేలు ఎలానే?" మన ముఖాలకి రాత్రికి రెండొందలు కూడా ఇవ్వరు కదా ఎవ్వడూ...

"సంసారి వేషం వేశాను..."

"సంసారి వేషమా?!" ఆశ్చర్యంగా అడిగింది లలిత.

"యస్. సంసారి వేషమే— ఈ మధ్యాహ్నం సరూర్‌నగర్ వెళ్తుంటే ఓ ఇంటికి తాళం వేసి కనపడింది. అప్పుడే నాకా ఐడియా వచ్చింది. సానికి రెండొందలు ఇవ్వాలంటే నసిగి చచ్చే వెధవలు, సంసారికి రెండువేలయినా అప్పళంగా అప్పగిస్తారు... మగవీరుల ఆ వీక్‌నెస్ కనిపెట్టే— నేనీ నాటకం ఆడాను..." పార్వతి చెప్పుకుపోసాగింది. ●